


అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక -126 ఆదివారం 27 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పురుషులకూ గర్భనిరోధక మాత్రలు

**పురుషులకు గర్భనిరోధకంలో కొత్త శకానికి నాంది**

గర్భనిరోధక మాత్ర వైసీటీ 529..
మొదటి మానవ పరీక్షలో సంచలన విజయం!
హార్మోన్లపై ఎలాంటి ప్రభావం చూపకుండానే
స్పెర్మ్ ఉత్పత్తిని నిలిపివేసిన మాత్ర
వాడటం ఆపేశాక యథావిధిగా స్పెర్మ్ ఉత్పత్తి


2లో.

## అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

**'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే**

ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం
మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు
దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ కు రెండో స్థానం


2లో.

# సిద్ధాంతాల స్థానంలో 'స్విగ్గీ పాలిటిక్స్'

**విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలి**

**తెలంగాణ ఏర్పాటులో జైపాల్‌రెడ్డి పాత్ర కీలకం**

**: డెమోక్రసీ అవార్డు వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్**జులై26(జర్నలిస్ట్ వార్త):** దేశ రాజకీయాల్లో సైద్ధాంతికపరమైన అంశాలు కాకుండా మేనేజ్‌మెంట్ రాజకీయాలు ముందుకొచ్చాయని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీకైనా ఆయువు పట్టుగా ఉన్న కార్యకర్తల స్థానంలో వాలంటీర్ వ్యవస్థ వస్తోందనీ, ఇది దేశ భవిష్యత్‌కు పెను ప్రమాదమని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హోటల్ తాజ్ కృష్ణలో ఇప్పాకారు, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.




## తప్పనిసరి మానసిక కౌన్సెలింగ్..!

**విద్యార్థుల ఆత్మహత్యలపై కదిలిపోయిన సుప్రీంకోర్టు..**

**నివారణకు సంచలన మార్గదర్శకాలు**


**దేశంలోని ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు**

**ఆత్మహత్యల నివారణకు 15 సమగ్ర మార్గదర్శకాలు విడుదల చేసిన సుప్రీంకోర్టు**

**ఎన్‌సీఆర్బీ 2022 డేటా ఆధారంగా జారీ**

**విశాఖపట్నంలో 'నీట్' విద్యార్థి ఆత్మహత్యపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశం**

**జులై26(జర్నలిస్ట్ వార్త):**
దేశంలోని విద్యా సంస్థల్లో ఆందోళనకరంగా పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టేందుకు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మద్దతు అందించేందుకు ఉద్దేశించిన 15 సమగ్ర మిగతాది 2లో...





## వర్షపీడిత ప్రాంతాలకు భరోసా

హైదరాబాద్ **జులై26(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలపై ప్రభుత్వం ముందస్తు చ ర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా ప్రతి జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులను కేటాయించింది. తాజాగా ఆ నిధులను విడుదల చే స్తూ జిఓ జారీ చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల కు జిల్లాకు ఒక కోటి రూపాయల చొప్పున రూ. 33 కోట్లను విడుదల చేసింది. ప్రాణ, ఆస్తి న ష్టం తగ్గించేందుకే ఈ తక్షణ నిధులు అవసరపడుతాయని ప్రభుత్వం పేర్కొంది. అంతేకాకుండా విపత్కర సమయాల్లో వాడుకునేందుకు కలెక్టర్లకు అత్యవసర నిధిని కేటాయిస్తామని సిఎం సమీక్షలో హామీనిచ్చారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగా న్ని సిఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని సిఎం రేవంత్ ఇప్పటికే ఆదేశించారు.

# లెక్కలు తేలుస్తాం

**చంద్రబాబుకు రేవంత్ పెద్ద కోవర్టు**

**రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు**

**వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా**

**మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం**

**బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,**జులై26(జర్నలిస్ట్ వార్త):** :తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు.మిగతాది 2లో...



## ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యం

**సింగపూర్ వెళుతున్నాం**

**: సీఎం చంద్రబాబు**




# టీచర్ల పదోన్నతులకు గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ :**జులై26(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపిం ది. ఉపాధ్యాయులకు సంబంధించిన పదోన్నతుల ద స్త్రంపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేసినట్లు సమాచారం. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివి ధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ ఖాళీల్లో ప్రమోషన్లు ఉ పాధ్యాయులకు పదోన్నతులు లభించనున్నాయి. రెం డు మూడు రోజుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన షెడ్యూలు విడుదలయ్యే అవకాశం ఉంది.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం




ఉంది. స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి రావాల్సి ఉంది. గతేడాది సుమారు 1500 మంది స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించగా, వివిధ కారణాల వల్ల మల్టీజోన్-2లో పోస్టులు మిగిలిపోయాయి.
అలాగే పదవీ విరమణ వల్ల సుమారు 750 గెజిటెడ్ హెచ్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి ఇచ్చి ఈ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. కొంతకాలంగా ఉపాధ్యాయులు దీనికోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఫైల్ క్లియర్ అయ్యింది. అదేవిధంగా గెజిటెడ్ హెచ్‌ఎం పదోన్నతులతో ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఎస్‌జిటిలతో భర్తీ చేయనున్నారు. డిఎస్‌సి -2012 తర్వాత పీఈటీ, భాష పండితులకు కూడా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. వీరు దాదాపు 800 మంది ఉన్నారు. వారి పదోన్నతికి కూడా ప్రభుత్వం అనుమతించినట్లు సమాచారం.మిగతాది 2లో...

## రహదారులు.. రక్తసిక్తం




2లో.

**చౌటుప్పల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం**

**లారీని ఢీకొట్టిన కారు.. ఇద్దరు డీఎస్పీలు మృతి**

**ఇంటెలిజెన్స్ వింగ్ లో పనిచేస్తున్నట్లు గుర్తింపు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం**

**షాదగర్ లో బైకును ఢీకొన్నట్యాంకర్**

**స్పాట్ లోనే తండ్రి, కుమార్తె దుర్మరణం**

# తప్పనిసరి మానసిక కౌన్సెలింగ్..!

**జులై26(జర్నలిస్ట్ వార్త):**
మార్గదర్శకాలను సర్వోన్నత న్యాయస్థానం తాజాగా జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు స్కూళ్లు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, విశ్వవిద్యాలయాలు, శిక్షణ అకాడమీలు, హాస్టళ్లు సహా అన్ని విద్యా సంస్థలకూ వర్తిస్తాయి. విద్యా ఒత్తిడి, పరీక్షల భయం, సంస్థాగత మద్దతు లోపం వల్లే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.
తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్
"విద్యా సంస్థల్లో తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, నియంత్రణ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి" అని సుప్రీంకోర్టులోని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా బెంచ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా "పరీక్షల సమయంలో, విద్యా సంవత్సరం మార్పు సమయంలో చిన్న బ్యాచ్‌లకు ప్రత్యేక కౌన్సెలర్లు లేదా మెంటార్లను నియమించాలి. వారు గోప్యంగా మద్దతును అందించాలి" అని కోర్టు ఉద్ఘాటించింది.

**కీలక మార్గదర్శకాల వివరాలు:**

**సుప్రీంకోర్టు జారీ చేసిన 15 మార్గదర్శకాలలో ముఖ్యమైనవి:**

మానసిక ఆరోగ్య శిక్షణ: బోధన, బోధనేతర సిబ్బంది అందరూ సంవత్సరానికి రెండుసార్లు తప్పనిసరి మానసిక ఆరోగ్య శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక సహాయం, ఒత్తిడి సంకేతాల గుర్తింపు, స్వీయ-హాని సందర్భాల్లో స్పందన, సరైన సహాయానికి రిఫరల్ ప్రక్రియలపై దృష్టి ఉంటుంది.




వివక్ష రహిత విధానం: విద్యార్థులతో సున్నితంగా, సమగ్రంగా వ్యవహరించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.
ఫిర్యాదుల కమిటీ: లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఇతర ఫిర్యాదులను పరిష్కరించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలి. బాధిత విద్యార్థులకు తక్షణమే మానసిక-సామాజిక మద్దతు అందించాలి.
**సెన్సిటైజేషన్ కార్యక్రమాలు:** తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య సాక్షరత, భావోద్వేగ నియంత్రణ, జీవన నైపుణ్యాలను విద్యా కార్యకలాపాల్లో భాగంగా చేర్చాలి.
సూసైడ్ హెల్ప్‌లైన్: టెలి-మానస్ వంటి జాతీయ సూసైడ్ హెల్ప్‌లైన్ నంబర్లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్లలో పెద్ద అక్షరాలతో స్పష్టంగా ప్రదర్శించాలి.
వెల్‌నెస్ రికార్డులు: విద్యార్థుల మానసిక ఆరోగ్య రికార్డులను అత్యంత గోప్యంగా నిర్వహించాలి.

**ఎన్‌సీఆర్బీ డేటా ఆధారంగా..**

ఈ మార్గదర్శకాలు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) 2022 డేటా ఆధారంగా జారీ చేయబడ్డాయి. 2022లో దేశవ్యాప్తంగా నమోదైన 1,70,924 ఆత్మహత్యలలో 13,044 విద్యార్థులవి. అంటే ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు ఉన్నారని ఎన్సీఆర్బీ నివేదించింది. 2001లో ఈ సంఖ్య 5,425గా ఉండగా, 2022లో 2,248 మంది విద్యార్థులు పరీక్షలలో విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గణాంకాలు విద్యా సంస్థల్లో ఉన్న సిస్టమాటిక్ లోపాలను స్పష్టంగా సూచిస్తున్నాయని కోర్టు పేర్కొంది.

**ఆంధ్రప్రదేశ్ కేసు నేపథ్యం**

ఈ చారిత్రాత్మక తీర్పు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 'నీట్'కు సిద్ధమవుతున్న 17 ఏళ్ల విద్యార్థిని 2023 జూలై 14న ఆత్మహత్య చేసుకున్న కేసు సందర్భంగా వెలువడింది. ఆమె తండ్రి సీబీఐ దర్యాప్తు కోరగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2024 ఫిబ్రవరి 14న ఆ దరఖాస్తును తిరస్కరించింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన తండ్రి ఫిర్యాదుతో కోర్టు ఇప్పుడు సీబీఐ దర్యాప్తుకు ఆదేశించింది.
సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 , 141 ప్రకారం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు తగిన చట్టం రూపొందించే వరకు ఇవి చట్టంగా అమలులో ఉంటాయి. ఈ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ రవీంద్ర ఎస్ భట్ నేతృత్వంలోని విద్యార్థుల మానసిక ఆరోగ్య జాతీయ టాస్క్ ఫోర్స్ పనిని మరింత బలపరుస్తాయని కోర్టు తెలిపింది.

# రహదారులు.. రక్తసిక్తం

హైదరాబాద్**జులై26(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో శనివారంవేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లోన లుగురు మరణించారు. ఇందులో ఇద్దరు పోలీసు శాఖకు చెందిన డీఎస్పీలు ఉండడం విశేషం. కాగా, జిల్లా అడిషన ల్ ఎస్పీతో సహా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం దగ్గర జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డీఎస్పీలు మృతి చెందారు. విజయవాడ వైపు వెళ్తున్న లారీని కారు ఢీకొట్టడంతో ఏపీకి చెందిన ఇద్దరు డీఎస్పీలు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. పోలీసు అధికారులు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి ముందున్న డివైడర్ ను ఢీకొట్టి ఎదురుగా వస్తున్న లారీని బలంగా గుద్దుకుంది. వాహనం ఏపీ నుంచి హైదరాబాద్కు వెళుండగా ఈ ఘటన జరిగింది. మృతులను ఏపీ డీఎస్పీలు అయిన శాంతారావు, మేక చక్రధర్ గుర్తించారు. వీరిద్దరూ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్లో డ్యూటీ డ్యూ చేస్తున్నారు. కాగా, ప్రమాదంలో మరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్కు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ నర్సింగరావు పరిస్థితి విషమంగా ఉంది. వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు
ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

**డీఎస్సీల మృతిపై నారా లోకేష్ దిగ్భ్రాంతి..**

డీఎస్పీల మృతిపై మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతికి గుర య్యారు. విధుల్లో భాగంగా విజయవాడ నుంచి హైదరా బాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఏపీ హోంమంత్రి అనిత మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.. వారికి అండగా ఉంటామని ప్రకటించారు.

**తండ్రి, కుమార్తెను బలితీసుకున్న ట్యాంకర్..**



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కుమార్తె మృతి చెందారు. పట్టణానికి చెందిన మచ్చేందర్ (48), కూతురు మైత్రి (20) వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో చదువు తోంది. అయితే.. వర్షం పడుతుండటంతో కూతురుని బస్టాప్ వద్ద దింపేందుకు బైక్ పై వెళ్తున్నాడు. ఈ క్రమంలోనే రోడ్డు క్రాస్ చేస్తుండగా వారి బైక్ను ఓ ట్యాంకర్ అతివేగంతో ఢీకొట్టింది. ఈ ఘటనలో మచ్చేందర్, మైత్రికి తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడిక క్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్యాంకర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**సీఎం చంద్రబాబు సంతాపం ..**

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటె లిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ లో పని చేస్తున్న ఇద్దరు డీఎస్పీలు చక్రధరరావు, శాంతారావు మర ణించడం దురదృష్టకరం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తు న్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిం చాలని ఆదేశాలు జారీ చేశారు.

# పురుషులకూ గర్భనిరోధక మాత్రలు

**జులై26(జర్నలిస్ట్ వార్త):**
పురుషులకు గర్భనిరోధకంలో నవ శకానికి నాంది పలికే విధంగా ప్రయోగాత్మక గర్భనిరోధక మాత్ర వైసీటీ-529 మొదటి మానవ సురక్షిత పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించింది. ఈ సంచలన మాత్ర హార్మోన్లపై ఎలాంటి ప్రభావం చూపకుండానే స్పెర్మ్ ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేస్తుంది. ఇది జంటలు గర్భనిరోధక బాధ్యతను సమానంగా పంచుకునే అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుంది.

**YCT-529 ఎలా పనిచేస్తుంది?**

యువర్‌చాయిస్ థెరప్యూటిక్స్ అభివృద్ధి చేసిన వైసీటీ-529, సంప్రదాయ హార్మోనల్ గర్భనిరోధక మాత్రలకు పూర్తిగా భిన్నమైనది. ఇది పురుషుల టెస్టోస్టెరాన్ స్థాయిలను ఏ మాత్రం మార్చకుండానే స్పెర్మ్ ఉత్పత్తిని తాత్కాలికంగా ఆపేస్తుంది. ఈ మాత్ర రెటినాయిక్ యాసిడ్ రిసెప్టర్ ఆల్ఫా (ఆర్ఏఆర్-ఆల్ఫా) అనే ప్రోటీన్‌ను నిరోధించడం ద్వారా పనిచేస్తుంది. ఈ ప్రోటీన్ స్పెర్మ్ ఉత్పత్తి ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రారంభ అధ్యయనాల ప్రకారం ఔషధం తీసుకోవడం ఆపిన తర్వాత పురుషులు తమ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా తిరిగి పొందుతారు. ఇది పురుషుల గర్భనిరోధకంలో ఒక విప్లవాత్మక మార్పు.

**99 శాతం ప్రభావం.. దుష్ప్రభావాలు నిల్**

ఎలుకలపై పరీక్షలు: ఎలుకలపై జరిపిన పరీక్షల్లో, వైసీటీ-529 కేవలం నాలుగు వారాల్లోనే స్పెర్మ్ ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి, 99 శాతం గర్భాలను నిరోధించడంలో విజయవంతమైంది. ఔషధం తీసుకున్న ఎలుకలు ఆడ ఎలుకలతో సంపర్కంలో ఉన్నప్పుడు గర్భం దాదాపు పూర్తిగా నివారించబడింది.
ప్రైమేట్‌లపై పరీక్షలు: నాన్-హ్యూమన్ ప్రైమేట్‌లపై జరిపిన పరీక్షల్లో, ఔషధం వాడకం ప్రారంభించిన రెండు వారాల్లోనే స్పెర్మ్ సంఖ్య తగ్గింది.
సంతానోత్పత్తి పునరుద్ధరణ: ఎలుకలు ఆరు వారాల్లో, ప్రైమేట్‌లు 10-15 వారాల్లో ఔషధం ఆపిన తర్వాత తమ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా తిరిగి పొందాయి. ఈ ప్రీక్లినికల్ పరీక్షల్లో ఎలాంటి దుష్ప్రభావాలు కూడా కనిపించలేదు.

**మొదటి మానవ పరీక్ష (ఫేజ్ 1ఎ) ఫలితాలు**

మొదటి దశ (ఫేజ్ 1ఎ) క్లినికల్ ట్రయల్‌లో 16 మంది ఆరోగ్యవంతమైన పురుషులు (32-59 సంవత్సరాల వయస్సు) పాల్గొన్నారు. వీరంతా గతంలో వాసెక్టమీ (స్పెర్మ్‌ను రవాణా చేసే నాళాలను కత్తిరించే శస్త్రచికిత్స) చేయించుకున్నవారు. ఔషధం శాశ్వతంగా సంతానోత్పత్తిని ప్రభావితం చేసే అవకాశాన్ని తొలగించడానికి ఈ జాగ్రత్త తీసుకున్నారు.పరీక్షలో పాల్గొన్నవారు 10, 30, 90, లేదా 180 మిల్లీ గ్రామ్‌ల డోస్‌లలో వైసీటీ-529 లేదా ప్లాసిబో (నకిలీ ఔషధం) తీసుకున్నారు. కొంతమంది ఉపవాసం తర్వాత, మరికొంతమంది అధిక కొవ్వు, అధిక కేలరీల ఆహారం తీసుకున్న తర్వాత 30 మిల్లీగ్రాముల డోస్ తీసుకున్నారు. ఫలితంగా, ఔషధం శరీరంలో వేగంగా గ్రహించబడి, రెండు నుంచి మూడు రోజుల్లో దాని స్థాయిలు సగానికి తగ్గాయి. ఇది రోజుకు ఒకసారి తీసుకోవడానికి అనుకూలమైన ఫలితం. మరీ ముఖ్యంగా హృదయ స్పందన రేటు, హార్మోన్ స్థాయిలు, వాపు, లైంగిక ఆసక్తి, లేదా మానసిక స్థితిపై ఎలాంటి ప్రతికూల ప్రభావాలు కనిపించలేదు.

**హార్మోనల్ గర్భనిరోధకాలతో పోలిస్తే మెరుగైన ఎంపిక**

సంప్రదాయ హార్మోనల్ గర్భనిరోధకాలు మానసిక స్థితిలో మార్పులు, లైంగిక ఆసక్తి తగ్గడం, బరువు పెరగడం, లేదా మొటిమలు వంటి దుష్ప్రభావాలను కలిగిస్తాయి. వైసీటీ-529 మాత్రం హార్మోన్లపై ప్రభావం చూపకపోవడం వల్ల ఈ సమస్యలను సమర్థవంతంగా నివారిస్తుంది. ఇది పురుషులకు గర్భనిరోధకంలో ఆకర్షణీయమైన, సురక్షితమైన ఎంపికగా మారుతుంది.

**తదుపరి దశలు.. సామాజిక ప్రభావం**

ఈ మొదటి ట్రయల్ సురక్షిత ఫలితాలు ఇవ్వడంతో ప్రస్తుతం 28 రోజులు, 90 రోజుల పాటు వైసీటీ-529ను తీసుకునే 50 మంది పురుషులతో రెండవ దశ (ఫేజ్ 1బీ/2ఏ) ట్రయల్ కొనసాగుతోంది. ఈ ట్రయల్ స్పెర్మ్ సంఖ్యపై ప్రభావాన్ని, దీర్ఘకాలిక సురక్షితతను అంచనా వేస్తుంది. ఔషధం పూర్తి సమర్థతను నిర్ధారించడానికి మరిన్ని విస్తృత అధ్యయనాలు అవసరం, కానీ ప్రస్తుత ప్రారంభ ఫలితాలు అత్యంత ఆశాజనకంగా ఉన్నాయి.
ప్రపంచవ్యాప్తంగా దాదాపు సగం గర్భాలు అనుకోకుండా సంభవిస్తున్నాయని, పురుషులకు ప్రస్తుతం కండోమ్‌లు లేదా వాసెక్టమీ మాత్రమే ఎంపికలుగా ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. వైసీటీ-529 వంటి హార్మోన్-రహిత, తిరగబడే గర్భనిరోధకం జంటలకు గర్భనిరోధక బాధ్యతను సమానంగా పంచుకునే అవకాశాన్ని అందిస్తూ, మహిళలపై ఉన్న గర్భనిరోధక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ

## 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే

**జులై26(జర్నలిస్ట్ వార్త):**
ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "కోట్లకు పైగా భారతీయులచే ప్రేమించబడ్డ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిచే గౌరవించబడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి మార్నింగ్ కన్సల్ట్ గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రేటింగ్ పొందిన, అత్యంత విశ్వసనీయ నాయకుడు. బలమైన నాయకత్వం, ప్రపంచ గౌరవం, భారత్ సురక్షితమైన చేతుల్లో ఉంది" అని ఆయన రాసుకొచ్చారు.ఇక, ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ 59 శాతం మంది మద్దతుతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే (57 శాతం), కెనడా ప్రధాని మార్క్ కార్నీ (56 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

# ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యం

అమరావతి,**జులై26(జర్నలిస్ట్ వార్త):**
ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం నేడు సింగపూర్ వెళుతోంది. ఈ పర్యటన ఐదు రోజుల పాటు సాగనుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. ఈ రాత్రికి సింగపూర్ వెళుతున్నామని వెల్లడించారు. అభివృద్ధిలో తమకు అత్యంత విలువైన భాగస్వామి, శక్తిమంతమైన తెలుగు సమాజానికి నెలవుగా ఉన్న దేశం సింగపూర్ అని కొనియాడారు. "రేపు సింగపూర్ మంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పొరా సభ్యులను కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో సింగపూర్ ఒక కీలక భాగస్వామిగా ఉంది. ఆసియాలో అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా, దార్శనిక దేశంగా సింగపూర్ వర్ధిల్లుతోంది. లోతైన సహకారం దిశగా విలువైన అవకాశాలను అందిస్తుంది. మా విశ్వసనీయ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, అంతర్జాతీయ వేదికపై బ్రాండ్ ఏపీని ప్రోత్సహించడానికి, నూతన ప్రగతిశీల విధానాలను చాటిచెప్పడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నాం. అంతేకాదు, సమ్మిళిత వృద్ధి దిశగా శాశ్వత సహకారాలను నెలకొల్పేందుకు ఇదొక అవకాశం" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.కాగా, సింగపూర్ పర్యటనకు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు కూడా వెళుతున్నారు.

# సిద్ధాంతాల స్థానంలో 'స్విగ్గీ పాలిటిక్స్'

**(మొదటి పేజి తరువాయి)**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రముఖ ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమోక్రసీ తొలి అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయనీ, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి లేకపోతే తెలంగాణ ఏర్పాటయ్యేది కాదని తెలిపారు. లోక్‌సభలో చర్చ లేకుండానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందడం వెనుక ఆయన కృషి ఉందంటూ స్వయంగా సోనియాగాంధీ తనతో ఒక సందర్భంగా చెప్పారని రేవంత్ గుర్తు చేశారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాలంటూ ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే కొత్త రాష్ట్రం వచ్చేది కాదన్నారు.కాంగ్రెస్‌ను వీడినా, తిరిగి కాంగ్రెస్‌లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప, పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ప్రతిపక్షాల సహేతుకమైన సూచనలను అధికార పక్షం పరిగణనలోకి తీసుకోవడంతో ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందంటూ జైపాల్‌రెడ్డి చెప్పేవారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితోనే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవర్నీ సస్పెండ్ చేయలేదని తెలిపారు. దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి ఒక నిలువెత్తు శిఖరమని చెప్పారు. పీవీ, జైపాల్ రెడ్డి వంటి మహనీయుల స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థి నాయకుడిగా, నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, ఐదు సార్లు లోక్‌సభ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా వివిధ హోదాల్లో జైపాల్‌రెడ్డి పనిచేశారని గుర్తు చేశారు. 1969లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ప్రాధాన్యతను గుర్తించి ఒక చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. పార్లమెంట్‌లో రాణించిన ఎంతో మంది గొప్ప మేధావులతో ఆయనకు ఏనాడూ వ్యక్తిగత వైరం లేదని స్పష్టం చేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన నేత జైపాల్‌రెడ్డి అని కొనియాడారు. చివరి శ్వాస వరకు ప్రజాసమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై ఆయన ఎక్కువగా ఆలోచించేవారని గుర్తు చేశారు.

# వారి లెక్కలు తేలుస్తాం

**(మొదటి పేజి తరువాయి)**

తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు.

# టీచర్ల పదోన్నతులకు గ్రీన్‌సిగ్నల్

**(మొదటి పేజి తరువాయి)**

జూన్ 30 వరకు ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుని పదోన్నతుల ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిసింది. ఇప్పటికే చాలా పాఠశాలల్లో రెగ్యులర్ హెచ్ఎంలు లేకపోవడం వల్ల.. ఈ కొరత తీర్చేందుకు ప్రభుత్వం వేగంగా టీచర్లు పదోన్నతుల ప్రక్రియను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరో 790 ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే 210 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు కొనసాగుతుండగా, తాజాగా మరికొన్ని సర్కారు బడుల్లో ప్రీ ప్రైమరీ ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో మొత్తం 1000 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా ప్రైవేట్ స్కూళ్లలో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్ల వయసు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని, దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో ప్రైమరీ ప్రైమరీ ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణకు మార్గదర్శకాలు జారీ చేసింది.

**నాలుగేళ్ల వయసులో అడ్మిషన్**

వచ్చే విద్యాసంవత్సరం ఒకటో తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులకు సర్కారు బడుల్లో నిర్వహించే ప్రీ ప్రైమరీ తరగతుల్లో ప్రవేశం కల్పిస్తారు. ప్రస్తుతం ఐదేళ్లు నిండిన పిల్లలకు ఒకటో తరగతిలో ప్రవేశం కల్పిస్తుండగా, ప్రీ ప్రైమరీలో నాలుగేళ్లు నిండిన పిల్లలకు ప్రవేశాలు ఇవ్వనున్నారు. పాఠశాల విద్యాశాఖ, మహిళా సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో ప్రై ప్రైమరీ స్కూళ్లు కొనసాగనున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు ఒక తరగతి గదిని ప్రత్యేకంగా ప్రీ ప్రైమరీకి కేటాయించాలని మార్గదర్శకాలలో పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ తరగతి గదిని చైల్డ్ ఫ్రెండ్లీ ఫర్నీచర్, వెంటిలేషన్ ఉండేలా చూడటంతోపాటు ఆ క్లాస్‌ను పిల్లలు సురక్షితంగా ఉండేలా సుందరంగా అలంకరించాలని తెలిపారు.

జర్నలిస్ట్ వార్త
ఆదివారం 27 జూలై 2025

# బాలల హక్కులు మానవ హక్కుల్లో భాగమే

## హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం

**వైరా/జులై27(జర్నలిస్ట్ వార్త):** బాలల హక్కులు మానవ హక్కుల్లో, భాగమేనని హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం తెలిపారు.శనివారం వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న విజ్ఞాన సరదా భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ఎల్. నవీన జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాలల హక్కులు -మన పాత్ర అనే అంశంపై కార్యక్రమం ఏర్పాటు చెయ్యగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదూరి ఆనందం మాట్లాడుతూ, బహుజన అభ్యుదయ సేవా సంస్థకు అనుబంధంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ ని స్థాపించి ప్రజలలో మానవ హక్కుల గురించి ప్రచారం చేస్తున్నామని తెలుపుతూ, భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల రాజ్యాంగం అన్నిట్లో అత్యుత్తమైనదని తెలుపుతూ, బాలల హక్కులు మానవ హక్కుల్లో భాగంగానే భావించాలని కోరారు .భారత రాజ్యాంగం ప్రపంచాలకు ఆదర్శమని ,ఇందులో బాలలు, విద్యార్థులకు సంబంధించి అనేక హక్కులు పొందపరచడం జరిగిందిలి అని తెలిపారు.




ప్రస్తుత భారత దేశ రాజ్యాంగంలో 467 ఆర్టికల్స్, 12 షెడ్యూల్, 25 భాగాలు ఉన్నాయని, ఇందులో 30 నుండి 35 వరకు మానవ హక్కుల గురించి తెలుపుతున్నాయని తెలిపారు .భారత రాజ్యాంగంలో సుమారు మానవ హక్కుల గురించి 30 ఆర్టికల్లో పొందుపరచడం జరిగిందని తెలిపారు .భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, భారత ప్రజలందరికీ ఇదొక పవిత్ర గ్రంథం లాంటిదని భావించాలని తెలిపారు. ఆర్టికల్ 5 ప్రకారం

ఏ వ్యక్తిని కూడా శారీరకంగా మానసికంగా హింసించకూడదని, ఆర్టికల్ 26 ప్రకారం ఉచిత విద్య పొందటానికి అవకాశం ఉందని తెలిపారు .దీని ప్రకారం 2009లో విద్య హక్కు చట్టం రావడం జరిగింది అని తెలిపారు. విద్యార్థులు అందరూ కూడా సమయాన్ని వృథా చేయకుండా తమ హక్కులను గమనించి, తమ లక్ష్యాల గురించి నిరంతరం శ్రమ పడాలని కోరారు.

తమ లక్ష్యసాధనలో ఎదురవుతున్న అనేక ఇబ్బందులు అధిగమించి తమ చివరి లక్ష్యం సాధించాలని తెలిపారు. తమ తల్లిదండ్రులు యొక్క ఆశయాలను నెరవేర్చడానికి నిరంతరం తపించాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలలు, విద్యార్థులకు సంబంధించిన అనేక చట్టాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యల్. నవీన జ్యోతి మాట్లాడుతూ, ప్రతి శనివారం ఇంటర్ విద్య బోర్డు వారి ఆదేశాల ప్రకారం విద్యార్థుల శారీరక, మానసిక వికాసం




సంబంధించి తమ కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ జాతీయ మహిళా కన్వీనర్ ఆదూరి మణి, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరావు, కళాశాల టీచింగ్ ,నాన్ -టీచింగ్ సిబ్బంది,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల నుంచిఆదూరి ఆనందం, మణి దంపతులకు చిరు సన్మానం చేశారు.

# 31న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు




**తల్లాడ/జులై26(జర్నలిస్ట్ వార్త):**అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి 31న జరిగే ధర్నాను జయప్రదం చేయ్యాలని టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అన్నారు. శనివారంనాడు తల్లాడ మండల కేంద్రంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులుశ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఈ ఎస్ ఐ పి ఎఫ్ హెల్త్ స్కీములు ప్రమాద బీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా సిహెచ్ రామకృష్ణ సిహెచ్ రాఘవ జి శ్రీను సిహెచ్ సైదులు నాగేశ్వరరావు నరేష్ రాఘవ రమణ రామకృష్ణ వెంకటేశ్వర్లు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ బహిరంగ సభకు హాజరైన జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి




**నర్సంపేట/జూలై26(జర్నలిస్ట్ వార్త):** న్యూ డిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబిసి సెల్ జాతీయ స్థాయి బహిరంగసభ కు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ ఓర్సు తిరుపతి శనివారం హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసి లకు 42 శాతం రిజర్వేషన్ కలిపించాలని కులగణన చేసి మెజారిటీ ప్రజలు వున్న ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని ఇటీవల నే రాష్ట్ర మంత్రి వర్గం తీర్మానం చేసింది. అనంతరం రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర పతి ఆమోదం కోసం వేచిచూస్తున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించుకుంటే ఎలా ముందుకు వెళ్లాలనే క్రమంలో గత రెండు రోజులుగా సిఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు, స్వతంత్ర నిపుణుల కమిటీ తో చర్చలు జరిపారు. తాజాగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబిసి సెల్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో బారీ బహిరంగ సభ ఏర్పాటు చేయగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా ల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ నాయకులు వెళ్లారు. కాగా ఈ సభలో నర్సంపేట పట్టణానికి చెందిన ఓర్సు తిరుపతి జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ హోదాలో పాల్గొన్నారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు , దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ వున్న ఓబిసి సెల్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సక్రమ ప్రవర్తనను అలవర్చుకొని సన్మార్గంలో నడవాలి

## - తహసిల్దార్ మహ్మద్ అబీద్ అలీ

**చెన్నారావుపేట/జూలై26(జర్నలిస్ట్ వార్త):**విద్యార్థులు సక్రమ ప్రవర్తనను అలవర్చుకొని సన్మార్గంలో నడవాలని తహసిల్దార్ మహ్మద్ అబీద్ అలీ అన్నారు. శనివారం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా జీవన నైపుణ్యాలు , మానసిక వికాసం, కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ అబీర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో జీవన నైపుణ్యాలు, మానసిక వికాసం పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకొని ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని తట్టుకుని సమయస్ఫూర్తితో జీవితంలో రాణించాలని కోరారు. సన్మార్గంలో నడవాలని, సక్రమ ప్రవర్తనను అలవర్చుకోవాలని తెలిపారు.జీవన నైపుణ్యాల అభివృద్ధి కోసం విద్యార్థులు అనుసరించాల్సిన మార్గాలను గురించి వివరించారు. విద్యార్థులు సహానుభూతి, భావ ప్రసార సామర్థ్యం, ఒత్తిడిని తట్టుకోవడం, యుక్త



వయసులో ఎదురయ్యే సమస్యలను అర్థం చేసుకోవడం, సృజనాత్మక ఆలోచన నైపుణ్యం, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, సమస్య పరిష్కార నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన ధోరణి, పరస్పర వ్యక్తిగత సంబంధాల నైపుణ్యం ఎలా కలిగి ఉండాలో వివరించారు. విద్యార్థులు కోపం,భయం, ద్వేషం, ఈర్ష్య, అసూయ, ప్రతీకారం లాంటి లక్షణాలను విడనాడి ఉత్తమమైన జీవన విలువలను కలిగి ఉండాలని ఉద్బోధించారు. పరీక్షలు అంటే భయపడటం మానుకోవాలని, అర్థవంతంగా చదవాలని వివరించారు.ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు పాఠ్య, పాఠ్యేతర, సహ పాఠ్య కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని మండల స్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లారని, అన్ని రంగాలలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, లక్ష్యాలను ఏర్పరచుకొని సాధన చేయాలన్నారు.





క్రమశిక్షణతో కూడిన విద్యార్థి జీవితాన్ని గడపాలని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చుటకు పాటుపడాలని కోరారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకొని మానసిక వికాసం పెంపొందించుకోవాలని, చదువుతో పాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ, టీచర్ పిన్నింటి బాలరాజు విద్యార్థులు, ఉపాధ్యాయులు,ఆర్ ఐ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎటిసి, ఐటిఐలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

## హనుమకొండ జిల్లా ఉపాధికల్పనాశాఖ అధికారి. ఎం మల్లయ్య.



**వేలేరు/జులై26(జర్నలిస్ట్ వార్త):**ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ) హనుమకొండలో 2025-26 విద్యా సంవత్సరానికి రెండో విడుత ప్రవేశాలకోసం నూతన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఎటిసి)లోమొదటి దఫా ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని హనుమకొండ జిల్లా ఉపాధికల్పనాశాఖ అధికారి ఎం మల్లయ్య శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ సివిటిలో ఫిట్టర్, ఎలక్ట్రిషన్ ట్రేడులలో నూతనంగా ప్రవేశపెట్టిన ఎటిసిలో మాన్యుఫాక్షరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్, డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఆర్టీసి ఏఎన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్, (బిడివివి) బేసిక్ డిజైనర్, వర్చ్యువల్ వెరిపియర్, ఆడ్వాన్స్ సిఎన్ సి మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్, ఎలక్ట్రిషియన్ కోర్సులు ఉన్నట్లు తెలిపారు, ఈకోర్సులకు పదవ తరగతి త్తీర్ణులైన వారు ఈనెల 31 లోపు **https:///iti,telalangana.gov.in** వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని లేదా సెల్ నెంబరు 9440962632 సంప్రదించాలని కోరారు.

# మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి

# అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటు.

- ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ నాయకులే..
- హుజూరాబాద్ లో ఎమ్మెల్యే పదవి వదిలేసి హైదరాబాద్ లో వాచ్ మెన్ పని చేస్తున్నావా?
నీచపు ఆరోపణలు కాదు,సాక్ష్యాలతో ఆధారాలు చూపెట్టు
- ఇక నుండి కౌశిక్ రెడ్డి పేరు కచరా రెడ్డి.
-హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఒడితల ప్రణవ్

**హుజురాబాద్/జూలై26(జర్నలిస్ట్ వార్త):** మహిళలను అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఒడితల ప్రణవ్ అన్నారు.శనివారం హుజురాబాద్ ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ఆరోపణలు కాదు ఆధారాలు చూపెట్టాలని ఇప్పటికే చాలాసార్లు చెప్పామని ఇకపై కౌశిక్ రెడ్డి పేరు కచరా రెడ్డి గా నామకరణం చేస్తున్నామని అన్నారు.హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని,హుజూరాబాద్ నియోజకవర్గాన్నీ గాలికి వదిలేసి హైదరాబాద్ అపార్ట్మెంట్ లో వాచ్ మెన్ పని చేస్తున్నాడని,ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని,ఈ విషయంపై ఆధారాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చూపెట్టామని గుర్తు చేశారు.ఫోన్ టాపింగ్ సూత్రధారులు బీఆర్ఎస్ నాయకులేనని కావాలంటే మీ నాయకులను అడిగితే తెలుస్తుందని ప్రణవ్ అన్నారు.తన పేరు కోసం ఇంటివాళ్ళను కూడా ఫోన్ టాపింగ్ లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని,బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేని ఎడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రైతులు నష్ట పోకుండా జాగ్రత్తలు వహించాలి



**రాయపర్తి/జులై26(జర్నలిస్ట్ వార్త):**మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు నష్ట పోకుండా జాగ్రత్తలు వహించాలనీ డాక్టర్ నాగ భూషణం,వరంగల్ సైంటిస్ట్ సారంగం అన్నారు.శనివారం మండలంలోని మొరిపిరాల గ్రామంలో ఏరువాక సాగుబడి కార్యక్రమంలో భాగంగా వరి, పత్తి మొక్క జొన్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట పైరుగా సాగుచేసిన పెసర, జీలుగ మొదలగు పచ్చి రొట్ట పైర్లను పూత దశలో ఎస్ఎస్ పి వేసుకొని నేలలో కలియ దున్నాలనీ అన్నారు.రైతులు మేలైన పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల వ్యవసాయధికారి వీరభద్ర%శీ%,వ్యవసాయ విస్తరణ అధికారి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఇచ్చిన 6 వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలి

**రాయపర్తి/జులై26(జర్నలిస్ట్ వార్త):**దివ్యాంగులకు రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు 6 వేల రూపాయల పెన్షన్ ను వెంటనే అమలు చేయాలని ఎంఎస్పీ జాతీయ నాయకుడు వంగూరి ఆనందరావు మాదిగ కోరారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన వృద్దులు, వికలాంగులు, వితంతువులు, ఆసరా పెన్షన్ దారుల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 45 లక్షల మంది గా ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు ఆసరా పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇస్తామన్న పెన్షన్ ను అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఇంతవరకు ఇవ్వకపోవడం సరి కాదని అన్నారు.పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన



హామీ మేరకు ఆ రాష్ట్రంలో వృద్ధులకు, వితంతువులకు,ఆసరాపించిందారులకు పెన్షన్లను పెంచి ఇవ్వటం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా కండరాల నరాల బలహీనతతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలు పెన్షన్ అమలు చేస్తున్నాడని, ఈ రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచి ఇస్తామన్న పెన్షన్లు మాత్రం ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈనెల 29 న వరంగల్ 100 పిట్ల రోడ్డు లోని శుభం గార్డెన్ లో జరుగబోయే వితంతువులు,వికలాంగులు,వృద్దులు ఆసరా పెన్షన్ దారుల మహా సభను నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు.ఈ సభలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సామాజిక ఉద్యమాల రథసారథి మందకృష్ణ మాదిగ పాల్గొంటున్నారని తెలిపారు.వృద్దులు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి కోరారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నాయకులు వశపాక కుమార్ మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు శ్రీధర్,అయిత కొమరయ్య,చిర్ర ఎల్లయ్య, ఎల్లమ్మ,కుంట మైసమ్మ,ఐత కొమరమ్మ,తాటికాయల యాకమ్మ,యాకోబి, రేష్మ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎండి బహుదూర్

## కార్యదర్శిగా దేవబత్తిని సీతారాములు





అధ్యక్షుడు ఎండి బహుదూర్


కార్యదర్శిగా దేవాబత్తిని సీతారాములు



**తల్లాడ/జులై26(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి బహుదూర్, ప్రధాన కార్యదర్శిగా దేవబత్తిని సీతారాములు ఎన్నుకున్నారు. వీరితోపాటు గౌరవాధ్యక్షులుగా టీకే ప్రసన్నన్, కోశాధికారిగా గొడ్ల బాబురావు, ఉపాధ్యక్షులుగా ఇనపనూరి కుటుంబరావు, గొల్లమందల ప్రేమ్ కుమార్, సలహాదారులుగా నిర్మలరాజు, కాంపాటి రవి, ప్రచార కార్యదర్శిగా నారపోగు ప్రసాదు, సభ్యులుగా కొత్తపల్లి విజయ్, బోనాసి శ్రీనివాసరావులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు సకాలంలో అందించాలని కోరారు. తల్లాడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని రాష్ట్ర నాయకులు రామ్ నారాయణ, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు ప్రత్యేకంగా అభినందించారు.

# రాష్ట్ర అవార్డు గ్రహీతను సన్మానించిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



**నర్సంపేట/జూలై26(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర అవార్డు గ్రహిత డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ను నర్సంపేట ప్రిన్సిపల్ సంపత్ కుమార్ ని శనివారం 1984-86 విద్యార్థులు సన్మానించారు.

నర్సంపేట జూనియర్ కాలేజ్ అభివృద్ధి చేసి, విద్యార్థుల ఎదుగుదలకు సౌకర్యం కల్పించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం.ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపల్ సంపత్ కుమార్ రాష్ట్ర బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు తీసుకున్న సందర్భంగా వారిని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎలెక్ట్ 303 డాక్టర్, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి 1984-86 విద్యార్థుల తరుపున సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.గత సెప్టెంబర్ లో 1984- 86 జీజేసీ ఎస్ఎస్సి బ్యాచ్ సభ్యులు 1983- 84 ఎస్ఎస్సి బ్యాచ్ సభ్యుల నుండి 85000/- రూపాయల విలువైన మధ్యాహ్న భోజనం సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత సేవలందించాలని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కి పట్టం కట్టండి



**సత్తుపల్లి/జూలై26 (జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కి పట్టం కట్టాలని మండల అధ్యక్షుడు సాలి శివకృష్ణ అన్నారు. శనివారంకృష్ణాపురం గ్రామంలో బూత్ నెంబర్ 245 లో ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా భయటక్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో . మండల అధ్యక్షుడు సాలి శివకృష్ణ అధ్యక్షతన స్థానిక ఎన్నికల గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నాయకులు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని , మోడీ ప్రభుత్వం నిధులు ద్వారానే గ్రామాల అభవృద్ధి జరుగుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి నట్లయితే గ్రామాలు సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, అవినీతి రహిత పాలన వస్తుందని అన్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి నాగ సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ కన్వీనర్ ధారావత్ రామారావు సోషల్ మీడియా కన్వీనర్ శేషగిరిరావు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి.

### - విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**వర్ధన్నపేట/జులై 26(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు తమ జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని స్ఫూర్తి అధికారి డిడబ్ల్యువో రాజమణి అన్నారు. శనివారం వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు విద్య ఆరోగ్యం నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన మాత్రమే తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు రోగ్యకరమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, పోషకాహార లేబుళ్ళను అర్థం చేసుకోవడం వారి ఆరోగ్యంపై ఆహారం ప్రభావాన్ని గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు బోధించాలి. విద్యార్థులు శారీరక , మానసిక శ్రేయస్సును కలిగి ఉండాలన్నారు. ఇందులో కీలకమైన అంశం పోషకాహారం. విద్యార్థులు తీసుకునే ఆహారం వారి అభిజ్ఞా సామర్థ్యాలు, ఏకాగ్రత, శక్తి స్థాయిలు మొత్తం శ్రేయస్సును ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుందన్నారు. సమతుల్య మరియు పోషకమైన భోజనం అందుబాటులో




ఉన్న విద్యార్థులు మెరుగైన హాజరు రికార్డులు, మెరుగైన పరీక్ష స్కోర్లు , తక్కువ ప్రవర్తనా సమస్యలను కలిగి ఉంటారు. మంచి పోషకాహారం పొందిన మెదడు సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి, సమస్యలను పరిష్కరించడానికి, సృజనాత్మకంగా ఆలోచించడానికి బాగా సన్నద్ధమవుతుందన్నారు. ఆరోగ్యకరమైన మధ్యాహ్న భోజన కార్యక్రమం: వివిధ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్లు , తృణధాన్యాలతో కూడిన సమతుల్య ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులు వర్షాకాలంలో రోడ్డుపై లభించే జంక్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ లను తినకూడదన్నారు. వర్షాకాలంలో అంటూ వ్యాధులు విజయం మంచి అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బరిగల దేవయ్య, మనుజందర్ రెడ్డి, వాణి, అశోక్, కుసుమ కళ్యాణి, కుమారస్వామి, మంజు సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజ ఏర్పాటు పై అవగాహన

**ధర్మసాగర్/జూలై 26(జర్నలిస్ట్ వార్త):** మాదకద్రవ్య రహిత సమాజ ఏర్పాటు పై అవగాహన సదస్సు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల లోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్లో ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మాదకద్రవ్య రహిత సమాజ ఏర్పాటు కార్యక్రమం లో భాగంగా మండల విద్యాధికారి డాక్టర్ రామ్ ధన్ అధ్యక్షతన అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ప్రధాన వక్త గా హాజరైన మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ , మాదకద్రవ్యాల సేవనం వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజం మొత్తంగా తీవ్రమైన దీర్ఘకాలిక సమస్యల్లో కూరుకుపోతారు. విద్యార్థులు యువత ఈ విషయం పట్ల జాగ్రతతోమసులుకోవాలని.అన్నారు .ధర్మసాగర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దిలీప్ మాట్లాడుతూ



మాదకద్రవ్యాల సేవనం వలన శారీరక, మానసిక, ఆర్థిక సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు పెరుగుతాయని ,ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ సంస్థలతో పాటు పౌర సమాజం కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్నేహితుల ఒత్తిడితో గంజాయి ,ఆల్కహాల్, హెరాయిన్ ,కుకాయిన్ లాంటి మత్తు పదార్థాల బారిన




విద్యార్థులు, యువత పడి తమ బంగారు జీవితాలను నష్టపరచుకుంటున్నారని అన్నారు .అందుకే వీటివల్ల సంభవించే శారీరక ,ఆర్థిక సామాజిక నష్టాలను తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని వక్తలు తెలియజేశారు .ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సోమలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము

**ధర్మసాగర్/జూలై26 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని రాయగూడెంలో నెలకొల్పబడిన శ్రీ సరస్వతీ మాత సోమలింగేశ్వర స్వామి దేవస్థానం లో మొదటి శ్రావణ సోమవారం సందర్భంగా సోమలింగేశ్వర స్వామి ఆలయంలో సోమలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవముగా జరుగుతుందని వ్యవస్థాపకులు రామగిరి సోమలింగమాచార్య సోమలక్ష్మి శనివారం తెలిపారు.భక్తాదులందరూ కూడా అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా కోరుకుంటున్నాము కళ్యాణ మహోత్సవమును తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ స్వామి యొక్క ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు.కళ్యాణం లో పాల్గొనవలసిన భక్తులు పంచ కండువా సాంప్రదాయ దుస్తువులలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు.



# యూరియా మోతాదు మించకుండా వాడాలి

### -మండల వ్యవసాయ అధికారి విజయకుమార్...



**వర్ధన్నపేట/జులై26(జర్నలిస్ట్ వార్త):** యూరియా మోతాదు మించకుండా వాడి, నికర లాభాలు పొందాలని

మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో యూరియా వాడకం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట వ్యవసాయ అధికారి విజయకుమార్, లో హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని రైతులకు యూరియా కొరత లేదని అందరూ ధైర్యంగా పంటలు పండించుకోవచ్చని హామీ ఇచ్చారు. ప్రతి రైతు యూరియా మోతాదు మించకుండా వాడుకోని, నికర లాభాలు పొందాలని సూచించారు. రైతుల సిఫారసు చేయబడ్డ మోతాదులో మాత్రమే యూరియా వాడాలి సాగు ఖర్చులు తగ్గించుకో వలసిన అవసరం ఉందన్నారు. అధిక యూరియా వాడడం వల్ల పంటలలో చీడ పీడలు, వాతావరణ నీటి కాల్షియం, భూసార తగ్గుదల జరుగుతుంది.నాన్ యూరియా స్ప్రే చేసుకొవాలన్నారు. గుళికల యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని ఈ విషయాన్నీ ప్రతి రైతు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.






ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటికాయల సురేష్, ఏ ఈ వో శిరీష,ఏ ఈ వో కార్తీక్ లు రైతు లు రామారావు, రామచంద్రారావు, దేవేందర్రావు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా బొట్ల శ్రీనివాస్

**రాయపర్తి/జులై26(జర్నలిస్ట్ వార్త):** కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శిగా బొట్ల శ్రీనివాస్ ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బొట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ లో పనిచేస్తున్నాని,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులుగా, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శిగా, సిపిఐ మండల సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్నానని తెలిపారు.తను చేస్తున్న కృషిని గుర్తించి సిపిఐ జిల్లా నాయకత్వం మండల కార్యదర్శిగా నియమించడం జరిగిందని అన్నారు.రానున్న రోజుల్లో సిపిఐ పార్టీ ని ప్రజా సంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్కే బాష్మియ, జిల్లా సమితి సభ్యులు గాజు యాకయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.



